సాక్షి పల్నాడు

ఆదివారం । 18 । జూన్ । 2023



ఫోర్టిఫైడ్ రైస్‌తో చక్కని ఆరోగ్యం

గుంటూరు వెస్ట్: జిల్లా ప్రజలకు వచ్చే నెల మొదటి నుంచి ఫోర్టిఫైడ్ బియ్యం అందిస్తున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కోమలి పద్మ తెలిపారు. శనివారం పోస్టర్‌ను విడుదల చేశారు.



అమ్మవారి సేవలో హైకోర్టు జడ్జి

పిట్టలవానిపాలెం: చందోలు బగళాముఖి అమ్మవారి దేవాలయంలో అమ్మవారిని శనివారం ఏపీ హైకోర్టు న్యాయమూర్తి సుబ్బారెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



తిరుపతమ్మ ఆదాయం

పెనుగంచిప్రోలు: శ్రీతిరుపతమ్మకు భక్తులు హుండీల ద్వారా రూ.1.40 కోట్లకు పైగా నగదును కానుకలు, మొక్కుబడుల రూపంలో సమర్పించారు.

న్యూస్‌రీల్

హాస్టళ్లలో వసతులు మెరుగుపరచండి

నరసరావుపేట ఈస్ట్: సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అధికారులను ఆదేశించారు. రైల్వేస్టేషన్ సమీపంలోని బాలికల వసతిగృహాన్ని శనివారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలసి సందర్శించారు. వసతిగృహంలోని వసతులపై ఆరా తీశారు. పాఠశాలలు పునఃప్రారంభమైన దృష్ట్యా వసతిగృహాలను అధికారులు పరిశీలించి తగిన మరమ్మతులు చేపట్టి విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలని తెలిపారు. ఈసందర్భంగా వివిధ హాస్టల్స్ వార్డెన్లు కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిని కలసి హాస్టళ్లకు కావలసిన మౌలిక వసతులు, మరమ్మతులపై వినతిపత్రం అందచేశారు. దీంతో కలెక్టర్ శివశంకర్ ఆయా శాఖల అధికారులకు ఫోన్ చేసి వెంటనే హాస్టల్స్‌ను సందర్శించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏఎస్‌డబ్ల్యూఓ సంతోష్ కుమార్, వార్డెన్లు పాల్గొన్నారు.

నేడు ఎంఈఓ–2 పోస్టులకు కౌన్సెలింగ్

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఉమ్మడి గుంటూరు జిల్లాకు కొత్తగా మంజూరు చేసిన 58 రెండవ ఎంఈఓ పోస్టులను భర్తీ చేసేందుకు ఆదివారం ఉదయం 9 గంటలకు గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు డీఈఓ పి.శైలజ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జెడ్పీ యాజమాన్యం నుంచి ప్రస్తుతం పని చేస్తున్న ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని సూచించారు. సీనియార్టీ జాబితాను www.deoblogspot.com వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు పేర్కొన్నారు.

20 నుంచి వైద్య సిబ్బందికి ..

గుంటూరు మెడికల్: గుంటూరు ప్రాంతీయ వైద్య ఆరోగ్య శాఖ సంచాలకుల (ఆర్డీ) కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది, కార్యాలయ ఉద్యోగులకు ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు మూడు రోజుల పాటు జనరల్ ట్రాన్స్‌ఫర్ కౌన్సెలింగ్ జరుగుతోందని ఆర్డీ డాక్టర్ జొన్నలగడ్డ యాస్మిన్ తెలిపారు. తొలుత 19 నుంచి కౌన్సెలింగ్ నిర్వహించాలని సర్క్యులర్ ఇచ్చినప్పటికీ ఆరోజు స్పందన కార్యక్రమం ఉండటం వల్ల 20 నుంచి 22వ తేదీ వరకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో 579 మంది బదిలీలకు దరఖాస్తు చేసుకున్నట్లు వెల్లడించారు. 20వ తేదీ ఉదయం 9 గంటలకు ఆఫీస్ సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, పీఎంఓఓ, రేడియోగ్రాఫర్లకు కౌన్సెలింగ్ జరుగుతోందన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు పీఎస్‌ఓ, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసీ సూపర్‌వైజర్, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంపీహెచ్‌ఎస్ (ఫీమేల్స్) కు కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. 21వ తేదీ ఉదయం ఫార్మాశిస్టులు గ్రేడ్–2, హెడ్‌నర్సులు, మధ్యాహ్నం స్టాఫ్‌నర్సులకు.. 22వ తేదీ ఉదయం హెల్త్ ఎడ్యుకేటర్, ఎంపీహెచ్ఓ, పీహెచ్‌ఎన్‌లకు, మధ్యాహ్నం ఎంపీహెచ్ఎస్(మేల్)కు కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు.

24న ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆర్ట్స్, కామర్స్, లా కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం ఈనెల 24వ తేదీన జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సీహెచ్ స్వరూపరాణి తెలిపారు. ఇప్పటి వరకు ఆర్ట్స్ కళాశాలలో పలు కోర్సులు చదివి దేశ విదేశాలలో పలు రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారన్నారు. వీసీ ఆచార్య పి.రాజశేఖర్, రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, యూనివర్సిటీ ఉన్నతాధికారులు హాజరవుతారని తెలిపారు.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1800, గరిష్ట ధర రూ.3300, మోడల్ ధర రూ.2400 వరకు పలికింది.

ప్రతిభకు పట్టం

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు

- జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 'జగనన్న ఆణిముత్యాలు'కు సన్మానం
- జిల్లాలో పదోతరగతి, ఇంటర్ టాపర్లకు నగదు, మెడల్స్ అందజేత
- నాడు–నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి



మెడల్స్, ప్రశంసాపత్రాలు పొందిన విద్యార్థులతో జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి, ఎమ్మెల్యే గోపిరెడ్డి, విద్యాశాఖ అధికారులు

నరసరావుపేట: కార్పొరేట్ స్థాయికి దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది ప్రతి పేదవాని పిల్లలకు మంచి విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక భువనచంద్ర టౌన్‌హాలులో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. తొలుత కార్యక్రమాన్ని వందేమాతరం గీతాలాపన, మెరిట్ జాబితాలోని తొలి ఐదు మంది విద్యార్థులతో జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మా బడి నాడు–నేడు కింద పాఠశాలల రూపురేఖల్లో మార్పులు తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో ఒకప్పుడు అలసత్వం ఉండేదని ఇప్పుడా అలసత్వానికి తావు లేదన్నారు. ఒక కుటుంబంలో ఒక తరం విద్యావంతులైతే ఆ పరంపర అలాగే కొనసాగుతుందని అన్నారు. చదువు చాలా ప్రాధాన్యత అంశమని ఆయన పేర్కొన్నారు. ఒక కుటుంబం బాగుపడితే గ్రామం బాగుపడుతుందని తద్వారా రాష్ట్రం, దేశం బాగుపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రానున్న రోజులలో అక్షరాస్యత 100 శాతానికి చేరుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవానికి మెరుగైన విద్య, వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించేందుకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యపై బత్రు హరి సుభాషితాన్ని అర్థంతో సహా వివరించారు. శాసనమండలి సభ్యులు కల్పలత రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్లలో విద్యారంగంపై రూ.60వేల కోట్ల వరకు ఖర్చు చేసిందన్నారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమం ద్వారా నాలుగు లక్షల మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారన్నారు. శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకుంటారని రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.

పాఠశాల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో అత్యధిక మార్కులు సంపాదించిన వారికి గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్‌తో పాటు నగదు, ప్రశంసా పత్రాలను అందించడం జరుగుతుందన్నారు. పాఠశాలలు తెరిచిన రోజునే జగనన్న విద్యా కానుక కిట్లను అందజేయడం గొప్ప విషయమన్నారు. ముదిరాజు కార్పొరేషన్ డైరెక్టర్ ఈఎం స్వామిమాస్టర్ మాట్లాడారు. అనంతరం 10వ తరగతిలో అత్యధిక మార్కులు పొంది 25 మందికి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు పొందిన 15 మందికి నగదు బహుమతి, మెడల్, ప్రశంసా పత్రాన్ని అందించారు. జిల్లాలో మొదటి బహుమతి కింద రూ.50వేలు, బంగారు మెడల్, రెండవ బహుమతి కింద రూ.30వేలు, సిల్వర్ మెడల్, తృతీయ బహుమతి కింద రూ.10 వేలు, బ్రాంజ్ మెడల్, ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్ అధ్యక్షత వహించగా హేమ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. మున్సిపల్ కమిషనర్ రాంమోహన్, జిల్లా వొకేషనల్ విద్యాశాఖాధికారి లీలావతి, ఉప విద్యాశాఖాధికారి వేణుగోపాలరావు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పదో తరగతి టాపర్ మాధవరెడ్డికి మెడల్, ప్రశంసాపత్రం అందజేస్తున్న మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, జిల్లా కలెక్టర్ శివశంకర్

జగన్ మామయ్యకు ధన్యవాదాలు..



జిల్లా పరిషత్ హైస్కూలు, నక్కరాజుగార్లపాడు

రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన మాకు నగదు సహాయం ప్రకటించటం ఒక ప్రేరణగా ఉంది. దీనికి సీఎం జగన్ మామయ్యకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాం. చదవబోయే ఇంటర్మీడియెట్‌లో కూడా ఇంకా కష్టపడి చదివి తల్లిదండ్రులతో పాటు రాష్ట్రానికి మంచి పేరు తీసుకొస్తాం.

– శివమాధవరెడ్డి, పదోతరగతి జిల్లా టాపర్,

మెడల్స్, ప్రశంసాపత్రాలు హర్షణీయం



పదోతరగతి, ఇంటర్మీడియెట్‌లో అత్యధిక మార్కులు సాధించిన వారికి నగదుసహాయంతో పాటు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేయటం హర్షణీయం. కష్టపడి చదివిన మాకు జగన్ మామయ్య తీసుకున్న నిర్ణయం చాలాసంతోషంగా ఉంది. ఈ ప్రేరణతో రాబోయే రోజుల్లో మరింత కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధిస్తాం.

– నవ్యశ్రీ, జిల్లాస్థాయిలో రెండో ర్యాంకర్

ప్రీ ఆడిట్‌తో సత్ఫలితాలు

స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఆర్.హరి ప్రకాశ్



చిలకలూరిపేట: ప్రీ ఆడిట్‌తో సత్ఫలితాలు వస్తాయని స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఆర్.హరి ప్రకాశ్ చెప్పారు. పల్నాడు జిల్లాలోని ఎనిమిది మున్సిపాలిటీలకు చెందిన కమిషనర్లు, అధికారులు, ఆడిట్ సిబ్బందికి ప్రీ ఆడిట్‌పై మున్సిపల్ కౌన్సిల్ హాలులో అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. తొలుత నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలలో ప్రీ ఆడిట్‌పై సిబ్బందికి శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. సుపరిపాలన సంస్కరణల్లో భాగంగా ప్రీ ఆడిట్ విధానం ప్రవేశ పెడుతున్నట్లు వివరించారు. పోస్టు ఆడిట్ విధానం కన్నా ప్రీ ఆడిట్ విధానం వలన మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. ఖర్చు పెట్టాక వివరాలు గుర్తించేకన్నా, ఖర్చు పెట్టకముందే ఈ విధానంలో స్పష్టమైన అంచనాలు ఏర్పడతాయన్నారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలలో మే 15 నాటికి పోస్ట్ ఆడిటింగ్ పూర్తి చేసి భారత ప్రభుత్వ సిటీ ఫైనాన్స్ పోర్టల్‌లో వివరాలు పొందుపరిచిన ఘనత దేశంలో మన రాష్ట్రానికే దక్కుతుందన్నారు. ఇంకా పారదర్శకత కోసం ప్రీఆడిట్ విధానం ప్రవేశ పెడుతున్నట్లు చెప్పారు. ఈ విధానం ద్వారా ఒక్క రూపాయి కూడా పక్కదారి పట్టకుండా పద్దులు పారదర్శకంగా రూపొందుతాయని పేర్కొన్నారు. ఖర్చులే కాకుండా ఆదాయ వనరులను ప్రీ ఆడిట్ పరిధిలో చేర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ముందుగా స్థానిక సంస్థల్లో ఈ విధానం అమలు చేశాక దశల వారీగా అన్ని ప్రభుత్వ శాఖల్లో ప్రవేశ పెడతామని వెల్లడించారు. మంగళగిరి–తాడేపల్లి ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ అశోక్ మౌర్య, ఒంగోలు జోన్–3 ప్రాంతీయ సంచాలకులు నాగ శ్రీనివాస్, జిల్లా ఆడిట్ అధికారి బి.ధనలక్ష్మి, జిల్లా నోడల్ అధికారి ఎస్‌కె మస్తాన్ షరీఫ్, చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు పాల్గొన్నారు.

నాన్నకు ప్రేమతో...

నేడు అంతర్జాతీయ తండ్రుల దినోత్సవం

నడక నేర్పేవారు నాన్న.. నడవడిక సరిదిద్దేవారు నాన్న.. భుజాలపైకి ఎత్తుకుని లోకం చూపేవారు నాన్న.. బాధ్యతలు భుజాలనెత్తుకుని పైకి తెచ్చేవారు నాన్న.. నవ మాసాలు మోసి కనేది తల్లయితే.. తన చివరి శ్వాస వరకు బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం పరితపించి, శ్రమించేవారు నాన్న. బాధ్యతలు కొండలా నెత్తిన ఉన్నా.. దీర్ఘకాలిక రోగాలు క్షీణింపజేస్తున్నా.. రుణగొణ (అప్పులు, గొడవలు) ధ్వనులు ఎన్ని చుట్టుముట్టినా కంటనీరు రాకుండా, పంటి బిగువున బాధలు భరించి.. తన పిల్లల ఎదుట చెదరని చిరునవ్వును ప్రదర్శించేవారు నాన్న. నేడు అంతర్జాతీయ తండ్రుల దినోత్సవం సందర్భంగా .. – గుంటూరు వెస్ట్



నాన్న కలెక్టర్‌గా చూడాలనుకున్నారు...



తల్లిదండ్రులతో అద్దంకి శ్రీధర్

నేను 4, 5వ తరగతులు చదువుతున్నప్పుడు మా నాన్న గుంటూరు కలెక్టరేట్‌ను నాకు చూపించారు. మన దేశంలో కలెక్టర్ పదవి అన్నిటి కంటే పెద్దదని చెప్పేవారు. కలెక్టర్ కావాలంటే అన్ని క్లాసుల్లోనూ ఫస్ట్ రావాలని సూచించే వారు. ఉత్తమమైన నడవడిక ఉండాలనే వారు. ఆయన స్ఫూర్తితోనే నేను ఐఏఎస్ సాధించాను. ఆయన మరణం నాకు తీవ్ర వేదనను కలిగించింది. అందుకే నా బిడ్డకు నాన్న పేరు శివరామ కృష్ణ ప్రసాద్ అని పెట్టుకున్నాను. ఎప్పుడూ నన్ను నడిపించే నాన్న నా వెంటే ఉంటారని నా నమ్మకం.

– అద్దంకి శ్రీధర్ బాబు,
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, టుబాకో బోర్డ్

నాన్నే నా హీరో..




బి.రాజగోపాలరావు,తండ్రి గణపతిరావు

నాన్న గణపతిరావు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసే వారు. నిత్యం ఏదో ఒక పాఠం నాకు నేర్పేవారు. నా ఉన్నత చదువుల కోసం జీతంలో చాలా మొత్తం వినియోగించే వారు. ఆయన స్ఫూర్తితోనే మా మండలం శ్రీకాకుళం జిల్లా ఆముదాల వలసకు తొలి గ్రూప్–1 అధికారిగా ఎంపికయ్యాను. ఆయన నేర్పిన క్రమ శిక్షణ ఎప్పుడూ నాకు శ్రీరామరక్షగా ఉంటుంది. ఎల్లప్పుడూ నాన్నే నా హీరో.

– బి.రాజగోపాలరావు, డిప్యూటీ డైరెక్టర్,
జిల్లా ఖజానా కార్యాలయం, గుంటూరు

నాన్నే నా బలం, ఉత్సాహం, స్ఫూర్తి..



తండ్రి మాధవరావుతో జేసీ రాజకుమారి

మాది శ్రీకాకుళంలో ఒక మారుమూల ప్రాంతం. ఆడపిల్లలకు చదువెందుకని భావించే రోజులవి. నా బిడ్డ గొప్ప చదువులు చదవాలని నాన్న కలలుగన్నారు. వాటిని నిజం చేసేందుకు అహర్నిశలు కృషి చేశారు. మా ఎదుగుదల కోసం కష్టించి పనిచేశారు. ఆయనే నా బలం, ఉత్సాహం, స్ఫూర్తి. ఈ రోజు ఐఏఎస్ అధికారిగా ఉన్నానంటే ఆయన కష్టం, నమ్మకమే.. ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇప్పుడు అమ్మా, నాన్న లేకపోవడం అత్యంత బాధాకరం. వారి జ్ఞాపకాలు మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నాయి.

– జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్, గుంటూరు

కుష్ఠుపై యుద్ధం.. సర్వేకు సిద్ధం

- 26 నుంచి ఇంటింటికి అధికారులు
- జిల్లాలో 1520 బృందాలు ఏర్పాటు
- ప్రతి ఇంటిని సందర్శించనున్న వైనం



వ్యాధిని సూచించే మచ్చలు ఇలా..

యడ్లపాడు: కుష్ఠు వ్యాధి నిర్మూలనలో భాగంగా రోగులను గుర్తించి, వారికి సకాలంలో వైద్య సేవలందించేందుకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్‌సీడీసీ) నిర్వహించేందుకు జిల్లా లెప్రసీ విభాగం వైద్యులు సిద్ధమయ్యారు. గతేడాది జిల్లాలో జరిగిన సర్వేలో 1459 మందిని అనుమానితులుగా గుర్తించి వైద్యులు స్క్రీనింగ్ చేశారు. వ్యాధి నిర్ధారణ ఉన్నవారు 58 మందికాగా, వీరిలో ఆరుగురు చిన్నారులు ఉన్నారు. ప్రస్తుతం 91 మంది చికిత్స పొందుతుండగా, 40 మందికి పూర్తిగా వ్యాధి నయం అయిందని ఆశాఖ అధికారులు తెలిపారు.

సర్వే జరుగుతుందిలా...

పల్నాడు జిల్లాలో 5,15,618 నివాసాలు ఉండగా, అందులోని 20,35,975 మంది కుటుంబ సభ్యులను కలిసి ఈ సర్వే చేసేలా లక్ష్యంగా చేసుకున్నారు. ఈనెల 26 నుంచి జూలై 16వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా 21 రోజుల పాటు జరిగే ఈ సర్వేను మొత్తం 1520 బృందాలు ఇంటింటికి వెళ్లి చేస్తాయి. వీరు ప్రాథమిక లక్షణాలున్న అనుమానితుల్ని గుర్తించి పీహెచ్‌సీలకు తీసుకురాగా, అక్కడ వైద్యులు స్క్రీనింగ్ పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ చేస్తారు. సర్వే వివరాలన్నీ పూర్తిగా గోప్యంగా ఉంచి లక్షణాలున్న వారికి ఉచిత వైద్యసేవలు, మందుల్ని అందించి వ్యాధిని నియంత్రిస్తారు.

రెండు పద్ధతుల్లో చికిత్స..

కుష్ఠు లక్షణాలున్న వారికి రెండు పద్ధతుల్లో వైద్య సేవలందిస్తారు. శరీరంపై మూడు మచ్చలున్న వారికి పాసిస్ బ్యాసిలరీ(పీబీ) విధానంలో ఆరు నెలల పాటు, అలాగే ఐదు మచ్చలు పైబడి ఉన్నవారికి మల్టీ బ్యాసిలరీ(ఎంబీ) విధానంలో 12 నెలలు చికిత్స అందిస్తారు. దీనిలో భాగంగా నెలకు ఒకసారి మందులు ఆయా రోగుల ఇళ్లకు తీసుకువెళ్లి అందించనున్నారు. సర్వేలో గుర్తించిన రోగులకు సకాలంలో వైద్యం అందించడంతో పాటు ఆ వ్యాధి పట్ల వారికి, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి...



త్వరగా గుర్తింపు.. తొందరగా వైద్యం అనే అనే లక్ష్యంతో కుష్ఠువ్యాధిని తొలిదశలో గుర్తించేందుకు వీలుగా ఇంటింటి సర్వే చేపడుతున్నాం. సర్వే బృందాలకు ప్రజలు సహకరించాలి. శరీరంపై స్పర్శ లేని మచ్చలు, బొబ్బలు ఉంటే సత్వరమే పరీక్షలు చేయించుకోవాలి. ప్రజలు వ్యాధిపై భయం, అపోహలు వీడాలి.

– డాక్టర్ కె.పద్మావతి, అడిషనల్ డీఎంహెచ్ఓ,
(లెప్రసీ, టీబీ విభాగం)పల్నాడు జిల్లా

సర్వేపై శిక్షణ పూర్తి

ఇప్పటికే పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సర్వేకు సంబంధించిన అవగాహన సమావేశం నిర్వహించారు. కుష్ఠువ్యాధి లక్షణాలు, వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే సర్వే చేపట్టాల్సిన నోడల్ అధికారులకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు శిక్షణ ఇవ్వడం జరిగింది.

రూ.1.02 కోట్లతో కోటప్పకొండలో అభివృద్ధి పనులు

- భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి
- అన్నదాన మండపం పరిశీలన

స్వాగతద్వారం నిర్మాణాన్ని పూజలు చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, ఆలయ ట్రస్టీ రామకృష్ణకొండరావు

నరసరావుపేటరూరల్: కోటప్పకొండకు వచ్చే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కోటప్పకొండ కింద భాగాన దాదాపు రూ.1.02కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పూజలు నిర్వహించి ప్రారంభించారు. చిలకలూరిపేట మేజర్ కాలువ వద్ద 40 అడుగుల ఎత్తులో రూ.80లక్షలతో ఏర్పాటుచేసే శివుడు, పార్వతి, విఘ్నేశ్వరుడు, కుమారస్వామి విగ్రహాలతో కూడిన శివకుటుంబం నిర్మాణానికి భూమిపూజ చేశారు. కోటప్పకొండకు వచ్చే యాత్రికులకు స్వాగతం పలుకుతూ జెడ్పీ హైస్కూల్ వద్ద రూ.35లక్షలతో నిర్మించే స్వాగతద్వారం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కొండమీదకు చేరుకుని నూతనంగా నిర్మించిన అన్నదాన మండపాన్ని పరిశీలించారు. తరువాత స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండకు విచ్చేసిన దేవాదాయ శాఖ మంత్రి రూ.2కోట్లు నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ నిధులతో కొండ పైభాగాన క్యాంటీన్, డార్మెంటరీ, వసతి గృహాలను నిర్మిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ రామకృష్ణ కొండలరావు, జెడ్పీటీసీ సభ్యుడు పదముత్తం చిట్టిబాబు, ఎంపీపీ మూరబోయిన శ్రీనివాసరావు, ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు వెన్నపూస నాగిరెడ్డి, దాసరి శ్రీనివాసరావు, మట్లా లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మారుమూల బడుల్లో పనిచేయాలి

ఎమ్మెల్సీ లక్ష్మణరావు

నరసరావుపేటఈస్ట్: మారుమూల ప్రాంతాల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు పనిచేసేందుకు సిద్ధపడినపుడే అక్కడి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. జిల్లాలోని వెల్దుర్తి, దుర్గి, మాచర్ల మండలాలోని ప్రభుత్వ పాఠశాలల్లో బదిలీలతో ఖాళీ అయిన ప్రధానోపాధ్యాయ, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్‌ను కోరారు.

చిలకలూరిపేట పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం.149/2022/ఎ2 తేది: 16.06.2023

బహిరంగ వేలం నోటీసు

చిలకలూరిపేట పురపాలక సంఘమునకు సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్‌లు అయినటువంటి శ్రీ కాసు వెంకరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ షాపురూము నెం.7 (జనరల్ కేటగిరి) మరియు షాపు నెం.14(స్వయం శక్తి సంఘాలకు) ప్రకాశం బిల్డింగ్-2 మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు రూము నెం.31(జనరల్ కేటగిరి), శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపు రూము నెం.15(జనరల్ కేటగిరి), లకు బహిరంగ వేలం నిర్వహించబడును.

కావున సదరు షాపు రూములను స్వాధీనం చేసిన వాటి నుండి 3సంవత్సరాల వరకు గుత్తహక్కులను కల్పించుటకు గాను ది.24.06.2023 అనగా శనివారం ఉదయం 11.00గంటలకు పురపాలక సంఘ కార్యాలయం నందు శ్రీయుత మున్సిపల్ కమీషనరు వారిచేగాని లేక వారి అనుమతి పొందిన అధికారిచే గాని షాపు రూముల బహిరంగ వేలం పాటలు నిర్వహించబడును.

గమనిక : మిగిలిన వివరముల కొరకు ఆఫీసు పనివేయు వేళలలో రెవిన్యూ విభాగము నందు పొందగలరు.

సం/- కమీషనరు, చిలకలూరిపేట పురపాలక సంఘం

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (4106)

5-9-76, 2వ మరియు 3వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, ఎస్‌బిఐ అమరావతి LHO ఎదురుగా, చాపెల్ రోడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్-500 001. ఇ-మెయిల్ : team1samb.sec@sbi.co.in

అధీకృత అధికారి : శ్రీ కె.వి. మల్లిక్, ఇ-మెయిల్ ఐడి: team1samb.sec@sbi.co.in, మొబైల్ నం. 7997211609

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2) మరియు రూల్ 8(6)తో చదువబడే సెక్యూరిటైజేషన్ ...

... బాద్ - 500 001, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/ లాంఛనప్రాయంగా స్వాధీనతలోకి తీసుకోబడినవని అవి దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకునేందుకు **"ఎక్కడ ఎలా ఉన్నవి", "అక్కడ ఆ విధంగానే" "ఉన్నవి ఉన్నట్లుగా"** మరియు **"అక్కడ ఏమున్నవో అదే స్థితిలో" 12.07-2023**న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు గ్యారంటార్(లు)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

కంపెనీ, రుణగ్రహీతలు మరియు గ్యారంటార్ల యొక్క సమాన చార్జ్, ఉమ్మడి, విడివిడిగా మరియు ఇండిపెండెంట్ చార్జ్ క్రింద తనఖాపెట్టిన సెక్యూరిటీల పైన లయబిలిటీలు/ బకాయి మొత్తాలు తెలియజేసే పట్టిక:

క్ర. నం.	బ్యాంక్ పేరు	15.06.2022 నాటికి బకాయి మొత్తం	15.06.2022 వరకు జమ అయిన వడ్డీ	పూర్తి బకాయి మొత్తం
1	స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	27,37,78,611.88	14,41,21,594.12	41,79,00,206.00
2	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	19,73,74,943.00	7,40,46,206.00	27,14,21,149.00
3	ఇండియన్ బ్యాంక్	14,88,98,381.76	8,12,32,322.92	23,01,30,704.68
			పూర్తి మొత్తం	91,94,52,059.68

రుణగ్రహీత మెసర్స్ సింధూర పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇంతకుముందు మెసర్స్ సంజయ్ క్రాఫ్ట్ పేపర్ ప్రైవేట్ లిమిటెడ్), మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పాలేటి నాగేశ్వరరావు నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న మొత్తం 3 కన్సార్టియం బ్యాంకుల మొత్తం బకాయిలు కలిపి 15.06.2022 నాటికి రూ. **91,94,52,059.68** (తొంభై ఒక్క కోట్ల తొంభై నాలుగు లక్షల యాభై రెండు వేల యాభై తొమ్మిది రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే) + **16.06.2022** నుండి వర్తింపుతో కాంట్రాక్చువల్ రేటు ప్రకారం దానిపై వడ్డీ మరియు ఖర్చులు + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైనవి (రుణగ్రహీత /గ్యారంటార్లు, కంపెనీచే చెల్లించబడిన మొత్తం మరియు డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఆస్తుల వేలం అమ్మకం ద్వారా ఏదైనా మొత్తం రాబట్టుకోబడితే ఆ మొత్తం తగ్గించి). రిజర్వు ధర, ఆస్తి వేలం తేది మరియు సమయం దిగువ తెలియజేయబడినవి :

అమ్మకానికి ఉంచిన ఆస్తుల వివరణ: ఆస్తి నం.1 (ఎ) : నున్న గ్రామం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. వద్ద ఉన్నవి : స్థిరాస్తి యజమాని: శ్రీమతి కన్నెధార భారతి సుధ, భర్త స్వర్గీయ శ్రీ కె. రమేష్‌బాబు, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ విజయవాడ, కృష్ణా జిల్లా వద్ద నమోదైంది. కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్, నున్న గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్దగల RS No. 752/1 లో **304 చ.గజాలు లేదా 254 చ.మీ.** విస్తీర్ణం గల **ACC కన్‌స్ట్రక్టెడ్ షెడ్‌తో సహా ఖాళీ భూమి** యావత్తు. **సరిహద్దులు:** డాక్యుమెంట్ నం. 13253/2006 తేది 06.10.2006 ప్రకారం: **తూర్పు:** శ్రీమతి కె.లోహిత కృష్ణా ఆస్తి (30'-7"), **పశ్చిమం:** విజయవాడ నుండి నూజివీడు రోడ్డు (35'-0"), **దక్షిణం:** శ్రీ ధన్నపనేని సత్యనారాయణ మరియు ఇతరుల ఆస్తి (96'-4"), **ఉత్తరం:** శ్రీ కొమ్మారెడ్డి రామిరెడ్డి మరియు ఇతరుల ఆస్తి (79'-6")

తేది : 17-06-2023, ప్రదేశం : హైదరాబాద్ అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా